ప్రజాశక్తి

శుక్రవారం 20 జూన్ 2025 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

మాట్లాడుతున్న మంత్రి అచ్చంనాయుడు

ప్రత్యామ్నాయ పంటల వైపు
దృష్టి సారించాలి

- అధికారుల సూచనల మేరకు సాగు చేపట్టాలి..
- రైతుల కష్టాలన్నీ తీరుస్తున్నాం..
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు
- నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు

పొగాకు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని, అధికారుల సూచన మేరకు రైతులు పంటల సాగు చేయాలన్నారు. పర్చూరు మండలం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు రిబ్బన్ కత్తిరించి గురువారం ప్రారంభించారు. ముందుగా పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. పుష్పాలతో ఆయనకు ఘనంగా ఆహ్వానం పలికారు. మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం గోదామును ఆయన పరిశీలించారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం రకం బ్లాక్ బర్లీ పొగాకు ఒక క్వింటా ధర రూ. 12వేలు, హెచ్ డి ఎక్స్ రకం పొగాకు ఒక క్వింటా ▶ 3లో

పొగాకు వేలం..
అదే తీరు..

- భారీగా కొనసాగుతున్న తిరస్కరణలు
- ధరల్లోనూ ఏ మార్పూ కనిపించని వైనం
- మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించితేనే ఫలితం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పొగాకు వేలంలో అదే తీరు కొనసాగుతోంది. ధరల్లో మార్పు లేదు. రోజురోజుకూ సగటు ధర పతనం దిశగా సాగుతోంది. వ్యాపారుల సిండికేట్ యథాతదంగా నడుస్తోంది. సీలింగు ధరలే అమలులో ఉన్నాయి. వ్యాపారులపై ఎటువంటి ఒత్తిళ్లు లేవు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా వదిలేసింది. బర్లీ రైతుల విషయంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రైతుసంఘాల ఆందోళనల ఫలితంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి మార్క్‌ఫెడ్ రంగంలోకి వచ్చేలా చేశారు. ఇక్కడ వర్జీనియా రైతులను పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. మంత్రులు హడావుడిగా తనిఖీలు చేస్తున్నారు. అయినా వ్యాపారుల్లో ఎటువంటి ఉలుకూపలుకూ లేదు. ఐటీసీ నేతృత్వంలోని వ్యాపారుల కూటమి ఎవరికీ భయపడమన్నట్లుగా వ్యాపారం చేస్తున్నారు. ధరలు పెంచకపోగా భారీగా తిరస్కరణలు చేస్తున్నారు. అష్టకష్టాలు పడి వేలం కేంద్రాలకు తెచ్చిన బేళ్లను ఇంటికి పంపుతున్నారు. వందల సంఖ్యలో బేళ్లను కొనకుండా నోబిడ్ చేస్తున్నారు. దాన్ని తిరిగి ఇంటికి తీసుకుపోతే ఎందుకూ పనికిరాకుండా పోతుంది. ధరలు పెంచాలని రైతులు ఆందోళనలు చేస్తుంటే దాన్నుంచి సమస్యను పక్కదారి పట్టించేందుకు వ్యాపారులు ఈ మార్గం ఎంచుకున్నారు. ఆరంభం నుంచీ నేటి వరకూ గరిష్ట ధర రూ.280 మాత్రమే. ఇదీ వేలం తీరు. పోటీ లేదు. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించితే తప్ప రైతులకు భవితవ్యం లేదు. అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర నేతలు వేలం కేంద్రాలను సందర్శించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దాన్ని రాజకీయకోణంలోనే చూస్తున్నారే తప్ప ధరలు పెరిగే మార్గం ఆలోచించడం లేదు. గురువారం నాడు తేలిక నేలలు,నల్లరేగడి నేలల్లో మొత్తం 1532 బేళ్ళను తిరస్కరించారు. 20 శాతం బేళ్లు కొనకుండా వెనక్కు పంపారు. అంటే పరిస్థితి ఎలా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. నల్లరేగడి నేలల్లో వేలం కేంద్రాలకు 4358 బేళ్లను తీసుకురాగా 3449 బేళ్లను కొనగా 575 బేళ్లను తిరస్కరించారు. సగటు ధర రూ.252.47 ఉంది. తేలిక నేలల్లో వేలం కేంద్రాలకు 4692 బేళ్లను తీసుకురాగా 3419 బేళ్లను కొనుగోలు చేశారు. 957 బేళ్లను తిరస్కరించారు. 20.40 శాతం బేళ్లు తిరస్కరించినట్లు బోర్డు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇక్కడ సగటు ధర రూ.239.03కు పడిపోయింది. గరిష్ట ధర మాత్రం రూ.280 ఉంది. అంటే ఈ ధర పడే బేళ్ల సంఖ్య చాలా తక్కువగా ఉన్నందునే సగటు ధర పడిపోతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి. వ్యాపారులకు పోటీ లేనందున చౌకగా కొనేస్తున్నారు. ఎగుమతులు లేవనే సాకుతో కొనుగోళ్లలో సంక్షోభం సృష్టించారు. గతేడాది ఉన్న ధరలు కూడా ఇప్పుడు లేవు. గతేడాది ▶ 3లో

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

నాటుసారా రహిత జిల్లాగా 'ప్రకాశం'

- కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా
- అధికారులకు ప్రత్యేక అభినందనలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇందుకు కషి చేసిన సంబంధిత శాఖల అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. గురువారం ఒంగోలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం 'నవోదయం 2.0'పై కలెక్టర్, ఎస్‌పి ఏఆర్ దామోదర్‌తో కలిసి జిల్లాస్థాయి సమీక్షా కమి టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకా శం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా ప్రకటిస్తూ డిక్లరేషన్ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒకసారి ప్రకాశం జిల్లాను నాటు సారా రహిత జిల్లా గా ప్రకటించిన తరువాత, జిల్లాలో ఎక్కడా నాటు సారా తయారీ, వినియోగం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

నాటుసారా తయారీ పూర్తిగా నిరోధించాలి

ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా భవిష్యత్తు తరాలు ఈ వత్తిలో కొనసాగకుండా జిల్లాలో నాటుసారా తయారీ, సరఫరాను పూర్తిగా నిరోధించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలిపారు. నాటుసారాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు శాఖ క్షేత్రస్థాయిలో పూర్తి సహకారం అందిస్తుందని, నేడు ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా మనుషులు వెళ్ళలేని ప్రదేశాల్లో డ్రోన్స్ సహకారంతో వారిని గుర్తించి నాటుసారాను అరికట్టుటకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం నవోదయం 2.0పై అవగాహన కలిగించే కరపత్రాలను, పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, డిఆర్‌డిఎ పిడి నారాయణ, జిల్లాలోని పది ఎక్సైజ్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

'శ్రీ సూర్య' గ్రానైట్స్‌లో
ప్రమాదం

- ఇద్దరు మృతి
- మరో ఇద్దరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక శ్రీసూర్య గ్రానైట్స్ గనిలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం గురువారం సాయంత్రం జరిగింది. అందిన సమాచారం ప్రకారం.. సిబ్బంది గురువారం సాయంత్రం ఆరు గంటల సమయంలో పని ముగించుకుని డంపర్‌లో గని నుండి పైకి వస్తుండగా డంపర్‌లో సాంకేతిక కారణంతో ప్రమాదం సంభవించింది. ప్రమాదంలో ఆపరేటర్ కె.రంగయ్య,(52), సూపర్‌వైజర్ నాగూరి సాయిరెడ్డి(22) మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఒంగోలు ఆసుపత్రి తరలించారు. మతిచెందిన నాగూర్‌సాయిరెడ్డి పి.నాయుడుపాలెంకు చెందినవాడు. రంగయ్య స్థానిక రామనగర్‌ను చెందినవాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

యోగా దినోత్సవాన్ని
జయప్రదం చేయాలి

కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం కలెక్టర్ స్థానిక మినీ స్టేడియంను సందర్శించి ఈ నెల 20న స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. సుమారు 5 వేల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు యోగా కార్యక్రమానికి హాజరవుతున్నందున, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చినఓబులేసు, ఆర్‌డిఓ లక్ష్మీప్రసన్న, మెప్మా, డిఆర్డిఎ పీడీలు శ్రీహరి, నారాయణ, పశు సంవర్ధక శాఖ జెడి రవికుమార్ పాల్గొన్నారు.

సికిల్ సెల్‌పై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని నెరవేర్చే దిశగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం యర్రగొండపాలెం-2 శాఖ చేపట్టిన ఓ వినూత్న కార్యక్రమం ప్రజల ప్రశంసలు పొందింది. యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్యనగర్ ప్రాంతంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సికిల్ సెల్ వ్యాధిపై ప్రత్యేక అవగాహన కల్పించడమే లక్ష్యంగా అనేక ఆరోగ్య కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేణుక మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని వివరించారు. ఇది ప్రధానంగా గిరిజన వర్గాలలో ఎక్కువగా వ్యాపిస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల రక్తకణాల్లో ఈ లక్షణాలు ఉన్న పక్షంలో పిల్లలకు వచ్చే అవకాశం అధికమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించుకోవచ్చని చెప్పారు. ఆ తరువాత అవసరమైన చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఆమె సూచించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలకు సికిల్ సెల్ రక్తపరీక్షలు నిర్వహించారు. దాదాపు 50 మందికి ఉచితంగా పరీక్షలు చేయడం ద్వారా రోగ నిర్ధారణకు తోడ్పాటు అందించారు. ఈ కార్యక్రమం పట్ల స్థానికులు విశేషంగా స్పందించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం గ్రామ సర్పంచ్ రామావత్ అరుణాబాయి, హెచ్‌వి కోరికమ్మ, ఏఎన్ఎం స్వర్ణలత, ఆశా కార్యకర్తలు రమణ, జయలక్ష్మి, జయ, లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సులన్నీ కండీషన్‌లో ఉంచాలి

ఎంవిఐ మాధవరావు

ప్రజాశక్తి-మార్కాపురం

పాఠశాలలకు విద్యార్థులను తరలించే బస్సులన్నీ కండీషన్‌లో ఉంచుకోవాలని మార్కాపురం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మాధవరావు కోరారు. ఫిట్‌నెస్ లేని బస్సులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గురువారం పలు ప్రాంతాల్లో స్కూల్ బస్సులను మాధవరావు తనిఖీ చేశారు. ఏ ఒక్కటీ సక్రమంగా లేకపోయినా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదన్నారు. బస్సు ఫిట్‌నెస్‌తో పాటు ఇన్సూరెన్స్, ఇతర పత్రాలన్నీ సక్రమంగా ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లు అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.

పాస్‌పోర్టు పోయినది

పెద్దారవీడు మండలంలోని సుంకేసుల గ్రామానికి చెందిన ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి వెంగళరెడ్డి కి చెందిన పాస్‌పోర్టు పోయినది. సుంకేసుల నుండి మార్కాపురం ఆటోలో వెళ్తుండగా మార్కాపురం ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో జారిపోయినది. పాస్‌పోర్టునెం: V2749146. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి,
తండ్రి వెంగళరెడ్డి
సుంకేసుల గ్రామం,
పెద్దారవీడు మండలం.
సెల్: 9398126558.

టెండర్ ప్రకటన
గ్రామ పంచాయితి కార్యాలయము -T. నాయుడుపాలెం
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి. నెం: 01/2025 **తేది: 19-06-2025**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం T.నాయుడుపాలెం గ్రామ పంచాయితీ నందు 2025- 2026 సంవత్సరమునకు తేది: 01-07-2025 నుండి 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. T.నాయుడుపాలెం గ్రామ పంచాయితి కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది : 25-06-2025 న ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు T.నాయుడుపాలెం గ్రామ పంచాయితీ నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.టెండర్ షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు,నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రశీదును టెండరు షెడ్యులుకు జతపరచవలెను.ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తిఅధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పై స్వీపర్లు గా 1 మంది సరఫరా చేయుటకు	100/-
2.	తేది.01-07-2025 నుండి తేది.30-06-2026 వరకు టెండరు పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
3.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పైవీధి దీపములను రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్ ఒక్కరికి సరఫరాచేయుటకు	100/-

షరతులు : 1.పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితి అధికారి ,ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోకి వచ్చును .జిల్లా పంచాయితి అధికారి ఆమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2.ఏ కారణం చేత నైనా టెండర్లు రద్దు పరుచుటకు ,అమలు పరుచుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు .
3.ధరావత్తు వాపసు చేయుటలో ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
4.గ్రామ పంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమె వెతనములు చెల్లించబడును .
5.బిల్లు జప్యములో కూడా ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
6.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్ట్ ను రద్దు చేయు అధికారం గ్రామ పంచాయితి వారికి కలదు.
7.కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమె అమలులో ఉందును.

SK.జరీనా
పంచాయితి కార్యదర్శి, T.నాయుడుపాలెం
టంగుటూరు (మం), ప్రకాశం జిల్లా

టెండర్ ప్రకటన
గ్రామ పంచాయితి కార్యాలయము - ఆలకూరపాడు
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి. నెం: PS/1/2025 **తేది: 19-06-2025**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఆలకూరపాడు గ్రామ పంచాయితీ నందు 2025- 2026 సంవత్సరమునకు తేది: 01-07-2025 నుండి 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆలకూరపాడు గ్రామ పంచాయితి కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది : 27-06-2025 న ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు ఆలకూరపాడు గ్రామ పంచాయితీ నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.టెండర్ షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు,నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రశీదును టెండరు షెడ్యులుకు జతపరచవలెను.ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తిఅధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పై స్వీపర్లుగా 2 మంది సరఫరా చేయుటకు	200/-
2.	తేది.01-07-2025 నుండి తేది.30-06-2026 వరకు టెండరు పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-

షరతులు : 1.పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితి అధికారి ,ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోకి వచ్చును .జిల్లా పంచాయితి అధికారి ఆమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2.ఏ కారణం చేత నైనా టెండర్లు రద్దు పరుచుటకు ,అమలు పరుచుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు .
3.ధరావత్తు వాపసు చేయుటలో ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
4.గ్రామ పంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమె వెతనములు చెల్లించబడును .
5.బిల్లు జప్యములో కూడా ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
6.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్ట్ ను రద్దు చేయు అధికారం గ్రామ పంచాయితి వారికి కలదు.
7.కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమె అమలులో ఉందును.

ఎస్.సునీల్ బాబు
పంచాయితి కార్యదర్శి, ఆలకూరపాడు
టంగుటూరు (మం), ప్రకాశం జిల్లా

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు,
పర్చూరు
O.S .123/2024

Between:-
మొలబంటి శ్రీనివాసరావు ....వాది
V/s
మంగ నెల్లూరి శ్రీమతి మరియు 2 ఇతరులు
.... ప్రతివాదులు

To
D2) మంగ నెల్లూరి సునీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
D3) మంగ నెల్లూరి అనీల్ కుమార్,
S/o లేటు సుబ్రమణ్యం
R/o డోర్ నెం :2-88, టూ పోర్షన్స్
స్టేర్డ్ బిల్డింగ్ స్వర్ణ గ్రామము,
కారంచేడు మండలం, బాపట్ల జిల్లా

పై నెంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.23.06-2025న ఉదయం 10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు దావా విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ :- 23-06-2025

ఇట్లు
వెంగల శెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు

టెండర్ ప్రకటన
గ్రామ పంచాయితి కార్యాలయము - కారుమంచి
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి. నెం: 01/2025 **తేది: 19-06-2025**

ప్రకాశంజిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామపంచాయితీ నందు 2025- 2026 సంవత్సరమునకు తేది: 01-07-2025 నుండి 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కారుమంచి గ్రామ పంచాయితి కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది : 25-06-2025న ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు కారుమంచి గ్రామ పంచాయితీ నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.టెండర్ షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రశీదును టెండరు షెడ్యులుకు జతపరచవలెను.ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తిఅధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును. మిగతావివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగితెలుసుకోవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పై స్వీపర్లు గా 1 మంది సరఫరా చేయుటకు	100/-
2.	తేది.01-07-2025 నుండి తేది.30-06-2026 వరకు టెండరు పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
3.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పైవీధి దీపములను రిపేరు చేయుటకు ఎలక్ట్రిషియన్ ఒక్కరికి సరఫరాచేయుటకు	100/-

షరతులు : 1.పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితి అధికారి ,ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోకి వచ్చును .జిల్లా పంచాయితి అధికారి ఆమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2.ఏ కారణం చేత నైనా టెండర్లు రద్దు పరుచుటకు ,అమలు పరుచుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు .
3.ధరావత్తు వాపసు చేయుటలో ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
4.గ్రామ పంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమె వెతనములు చెల్లించబడును .
5.బిల్లు జప్యములో కూడా ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
6.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్ట్ ను రద్దు చేయు అధికారం గ్రామ పంచాయితి వారికి కలదు.
7.కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమె అమలులో ఉందును.

కె.స్వర్ణ కుమార్
పంచాయితి కార్యదర్శి, కారుమంచి
టంగుటూరు (మం), ప్రకాశం జిల్లా

టెండర్ ప్రకటన
గ్రామ పంచాయితి కార్యాలయము - కందులూరు
టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి. నెం: 01/2025 **తేది: 20-06-2025**

ప్రకాశంజిల్లా టంగుటూరు మండలం కందులూరు గ్రామపంచాయితీ నందు 2025- 2026 సంవత్సరమునకు తేది: 01-07-2025 నుండి 30-06-2026 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కందులూరు గ్రామ పంచాయితి కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది : 25-06-2025న ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు కందులూరు గ్రామ పంచాయితీ నందు టెండర్లు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.టెండర్ షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రశీదును టెండరు షెడ్యులుకు జతపరచవలెను.ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తిఅధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును. మిగతావివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు అడిగితెలుసుకోవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పై స్వీపర్లు గా 3 మంది సరఫరా చేయుటకు	300/-
2.	తేది.01-07-2025 నుండి తేది.30-06-2026 వరకు టెండరు పద్ధతిపై టర్న్‌కాక్ ఒక్కరికి సరఫరా చేయుటకు	100/-
3.	తేది.01-07-2025 నుండి తేది .30-06-2026 వరకు టెండరు పద్ధతి పై ఆర్ఒ ప్లాంటు ఆపరేటర్‌గా పనిచేయుటకు ఒక్కరికి	100/-

షరతులు : 1.పై పోస్టులు శ్రీయుత జిల్లా పంచాయితి అధికారి ,ఒంగోలు ప్రకాశం జిల్లా వారి ఉత్తర్వులకు లోబడి అమలులోకి వచ్చును .జిల్లా పంచాయితి అధికారి ఆమోదం ఉత్తర్వుల మేరకు పేమెంట్ చెల్లించబడును.
2.ఏ కారణం చేత నైనా టెండర్లు రద్దు పరుచుటకు ,అమలు పరుచుటకు పంచాయితి కార్యదర్శి గారికి పూర్తి అధికారము కలదు .
3.ధరావత్తు వాపసు చేయుటలో ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
4.గ్రామ పంచాయితీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమె వెతనములు చెల్లించబడును .
5.బిల్లు జప్యములో కూడా ఎలాంటి వడ్డీ చెల్లించబడదు .
6.పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్ట్ ను రద్దు చేయు అధికారం గ్రామ పంచాయితి వారికి కలదు.
7.కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 01-07-2025 నుండి 30-06-2026 వరకు మాత్రమె అమలులో ఉందును.

పి.శ్యాంసుందర్
పంచాయితి కార్యదర్శి, కందులూరు
టంగుటూరు (మం), ప్రకాశం జిల్లా

<u>ఆర్డరు 22 రూల్ 4 సి.పి.సి. నోటీస్</u>
మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
I.A. 1/2021
in
A.S. 1/2020

Between:-
మాలెంపాటి రాధాకృష్ణమూర్తి ....పిటీషనర్
V/s
మాలెంపాటి కృష్ణారావు & వగైరాలు...రెస్పోండెంట్స్.

To.
R23) పరుచూరి వెంకట లక్ష్మి.
W/o హనుమంతరావు.
R/o పోలవరం గ్రామం, ముండ్లమూరు మండలం.
అద్దంకి D.M.C.
R25) పరుచూరి @ యార్లగడ్డ బిందు.
W/o అచ్చుత రామయ్య
R/o హైదరాబాద్

పైకోర్ట్ నందు పిటీషనరు, పిటిషను పరిహారం నిమిత్తం, మీ పై దాఖలు చేయగా, సదరు పిటిషను నందు మీ హాజరు నిమిత్తం వాయిదా ది.30-06-2025. కావున మీరు పై కోర్ట్ వారి యెదుట వాయిదా తేదీ.30-06-2025న ఉదయం గం. 10.30 ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయీ మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందు మూలంగా తెలియ చేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేదీ : 30-06-2025
పర్చూరు
తేదీ : 18-06-2025

ఇట్లు
పోతిని సురేంద్ర
దగ్గుబాటి రాఘవయ్య చౌదరి.
పిటిషనరు తరపు అడ్వొకెట్స్,
పర్చూరు.

మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్..!

రసాభాసగా కనిగిరి మండల సమావేశం

ఎంపీపీ తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

ప్రజాశక్తి-కనిగిరి

అధికారులను సరిగా మాట్లాడనివ్వరు.. ప్రజా ప్రతినిధులను సమస్యలపై ప్రశ్నించనివ్వరు.. అలాంటప్పుడు సమావేశాలు ఎందుకు అంటూ బడుగులేరు ఎంపీటీసీ సభ్యురాలు కోటమ్మ ఎంపీపీ దంతులూరి ప్రకాశం తీరును నిలదీశారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ఉదయం 10.30కి జరగాల్సిన సర్వసభ్య సమావేశం గంట పాటు ఆలస్యంగా ప్రారంభమైంది. ఎంపీటీసీ సభ్యులు కోరానికి తగినంత మంది రాకపోవడంతో సమావేశం ఆలస్యమైంది. అధికారులు గంటసేపు ప్రజా ప్రతినిధుల కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఫలితంగా ఖాళీ కుర్చీలు సమావేశ మందిరంలో దర్శనమిచ్చాయి. శాఖల వారీగా ఎంపీపీ దంతులూరి ప్రకాశం సమీక్షను నిర్వహించారు. అధికారులను సరిగా మాట్లాడనివ్వకపోవడం ప్రజా ప్రతినిధులు అధికారులను ప్రశ్నించనివ్వకపోవడంతో వారు అసహనానికి గురయ్యారు. బడుగులేరు ఎంపీటీసీ సభ్యురాలు ఎంపీపీ వ్యవహార తీరును నిలదీసి ప్రశ్నించారు. వచ్చిన పనులు వెనక్కి వెళ్లకుండా పూర్తి చేయాలని రాజకీయాలకు తావు లేకుండా చూడాలని జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి పంచాయతీరాజ్ ఏఈ తిరుపాలయ్యను కోరారు. రాజకీయాలకు

మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం

తావు లేదని, అభివృద్ధి పనులు పూర్తి చేయడమే తమ బాధ్యత అని ఏఈ తిరుపాలయ్య సమాధానం ఇచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయని పలుమార్లు ప్రతిపాదనలు పంపామని, కొత్తవి మంజూరు చేయాలని సిడిపిఓ సరోజిని కోరారు. నిధులు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్తేనే పరిష్కారం అవుతుందని ఎంపీపీ సమాధానం ఇచ్చారు. పూర్తయిన భవనాలను ప్రారంభించాలని జడ్పీటీసీ సూచించారు. ఉపాధి హామీ పనులు గ్రామాలలో చక్కగా జరుగుతున్నాయని ఏపీవో చెప్పగా పలువురు ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకపోవడంతో పనులకు వెళ్లేందుకు ప్రజలు ఇష్టపడటం లేదన్నారు. ఉపాధి హామీ సిబ్బంది మోసాలకు పాల్పడుతూ పనులకు వెళ్లకపోయినా బిల్లులు చెల్లిస్తూ లబ్ధి పొందుతున్నారని ఏపీవోని నిలదీశారు. కొత్త కార్డులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ రవిశంకర్ కోరారు.

కృష్ణాపురం, జమ్మలమడక, వంగపాడు గ్రామాల్లో వెంటనే హెల్పర్స్‌ను నియమించాలని సర్పంచులు విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అసైన్మెంట్ భూములు ఉన్న రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయకపోవడం దారుణమని వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి ధ్వజమెత్తారు. ఈక్రాప్ నమోదు చేయని కారణంగా ఇళ్లలోనే కందులు నిల్వ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని గుడిపాడు, పోలవరం సర్పంచులతో పాటు వైస్ ఎంపీపీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రయోజనాలు పొందాలంటే ఈక్రాప్ నమోదు చేసుకోవాలని ఏవో షేక్ జైనులాబ్దిన్ సూచించారు. ఎన్.గొల్లపల్లి రిజర్వాయర్, కాలువలు బాగు చేయించాలని, పొనుగోడు రిజర్వాయర్ అలుగు దెబ్బతిని నీరు వృథాగా పోతుందని, వెంటనే బాగు చేయించాలని ఆయా ప్రాంతాల ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రభాకర్ శర్మ, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-దర్శి

స్థానిక పట్టణంలోని పుచ్చలమెట్టలో గల ఎన్.శ్రీనివాసరెడ్డికి చెందిన లక్ష్మీ శ్రీవెంకటేశ్వర టింబర్ డిపోలో బుధవారం రాత్రి 11 గంటలకు సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దర్శిలోని అగ్నిమాపకేంద్రం అధికారి జాలయ్యతో పాటు సిబ్బంది వెళ్లి మంటలను అదుపు చేశారు. సంఘటన రాత్రి జరగటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కర్ర మొత్తం కాలిపోయి లక్షల్లో నష్టం జరిగిందని తెలిపారు. పగలు అయితే వెంటనే మంటలు అదుపు చేసేవారని రాతి కావడంతో తాళాలు వేసుకొని ఇంటికి వెళ్ళిన తర్వాత జరగడంతో కర్ర మొత్తం కాలినట్లు ఆయన తెలిపారు. ఫైర్ సిబ్బంది సురేంద్ర వీరబాబు, మీరావలి, బ్రహ్మయ్యలు పాల్గొన్నారు.

మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

రూ.ఆరు వేలు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రకటించారు. నల్ల బర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల కష్టాలన్నీ తీరుస్తున్నామన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తెచ్చిన కంపెనీలు ఇప్పుడు దిగుబడి రాగానే చేతులెత్తేశాయని ఆరోపించారు.

వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో కన్నీరు చూడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. 20 మిలియన్ కేజీల బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఇందుకొరకు నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేసిందన్నారు.

మార్క్‌ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమాన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి తెచ్చే పొగాకు 20 శాతానికి మించి తేమ ఉండరాదని స్పష్టం చేశారు. కొనుగోలులంతా ఆన్ లైన్ లోనే జరుగుతుందన్నారు. పేర్లు నమోదు చేసుకున్న రైతులకు నిర్ణయించిన తేదీలలోనే విక్రయించాలని, కేటాయించిన పరిమాణాన్ని మాత్రమే తీసుకువెళ్లాలన్నారు. అవగాహనతో సమస్యలన్నీ తొలగిపోతాయని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆదుకోవటానికే ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్న రైతులు గోదాము దగ్గరకు పొగాకును ఎప్పుడు తీసుకుని రావాలి, ఎంత ఉత్పత్తి తీసుకురావాలి, ఏ సమయంలో రావాలో రైతు ఫోన్ నెంబర్ కు మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ వచ్చినప్పుడు మాత్రమే రైతులు పంటను తెచ్చుకోవాలన్నారు.

పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రైతుల పరిరక్షణ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని చెప్పారు. చివరి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

అనంతరం వ్యవసాయ శాఖ మంత్రిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, చీరాల, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు యం.కొండయ్య, విజయ్‌కుమార్, వేర్ హౌసింగ్ డైరెక్టర్ సురేష్‌కుమార్, ఎపి లెదర్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ ఎరిక్షన్‌బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకష్ణ, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్‌బాబు, జిల్లా సహకార శాఖ అధికారి శ్యాంసన్, బుడ చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుకురటయ్య, ఏఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లోక్ సభ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ప్రధాని కావటం చారిత్రక అవసరమని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ సమ న్వయ కర్త బిఆర్ గౌస్ తెలిపారు. రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ అబ్దుల్ రౌఫ్, షేక్ ఇమామ్ ఆధ్వర్యంలో స్థానిక ఇస్లాం పేట గోరంట్ల మల్టీప్లెక్స్ జంక్షన్‌లో కేకును కోసి పంపిణీ చేశారు.. కార్యక్రమంలో ఒంగో లు రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి, ఒంగోలు అసెంబ్లీ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయ పాటి గిడియన్, నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, దండుప్రోలు ప్రసాద్ పాల్గొన్నారు.

కొండపి: దేశాన్ని రక్షించేది ఒక్క రాహుల్ గాంధీ మాత్రమే అని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ తెలిపారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా కొండేపిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు వందమంది రోగులకు పండ్లు, ఆసు పత్రి సిబ్బందికి డాక్టర్లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు అన్ని ఇన్ని కావన్నారు. ఈ కార్యక్రమంలో కొండేపి కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ మన్నం ప్రసన్న రాజు, జరుగుమల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న రెడ్డి వెంకటేశ్వర్లు, టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.శశి కుమార్, ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పోలయ్య, అనపర్తి కోటయ్య, జి.రవికుమార్ ఇతర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గాయపడిన ఆవు

పెద్దపులి దాడిలో ఆవుకు గాయం

ప్రజాశక్తి-అర్ధవీడు

ఆవును పెద్దపులి గాయపరిచిన సంఘటన గురువారం అర్ధవీడు మండలంలోని దొనకొండ గ్రామ పరిధిలో జరిగింది. గ్రామానికి చెందిన షేక్ నాగూర్ పీరాకు చెందిన ఆవు ఈ ఘటనలో గాయపడింది. ఆ గ్రామంలోని ఆవులు, గేదెలు ప్రతి రోజూ మేత కోసం పొలాల్లోకి వెళుతుంటాయి. పొలాల్లో రోజులాగే మేత మేసే సమయంలో చెట్లలో ఉన్న పెద్దపులి ఒక్కసారిగా ఆవులపై పంజా విసిరింది. అదే సమయంలో గేదెలు కూడా బెదరడంతో అలజడి రేగింది. గమనించిన పరిసర పొలాల్లో ఉన్న రైతులు పెద్దగా కేకలు వేయడంతో ఆవును గాయపరచి పులి అక్కడి నుంచి పారిపోయింది. గతంలో అదే గ్రామానికి చెందిన రామయ్య అనే వ్యక్తి గేదెను చంపి తినడంతో ఆ గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

మలేరియాపై అవగాహన

ప్రజాశక్తి-దర్శి: మండలంలోని రాజంపల్లి, కొత్తపల్లి, కొర్లమడుగు గ్రామాల్లో మలేరియా నివారణపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా నివారణ అధికారి నరావుల బసవారెడ్డి మా ట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు భాగ స్వాములు కావాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలో, చుట్టూ ప్రక్కల నీరు నిల్వ లే కుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు అంజలి, కరుణ, మల్లేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ జ్యోతి బాబు, ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్ : పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచా యతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పంచా యతీలలో తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి సమీక్షించారు. గ్రామస్తుల నుంచి ఫిర్యాదులు రాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి వెంకటరమణయ్య, పంచా యతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పొగాకు వేలం..అదే తీరు..

(మొదటిపేజీ తరువాయి)

గరిష్ట ధర రూ.366 పలికింది. ఈ ఏడాది ఇంకా రూ.300 కూడా దాటలేదు. మరో వైపు లోగ్రేడ్లకు ధరల్లో భారీగా కోత పెడుతున్నారు. గ్రేడ్లను గుర్తించడంలోనూ అన్యాయం జరుగుతోందని రైతులు వాపోతున్నారు. వేలం కేంద్రాల్లో రైతుల గోడు వినే నాథుడే కనిపించడం లేదు. ధరల్లేక వేలం కేంద్రాల్లో ఎవరిని కదిలించినా ఆవేశంతో ఊగిపోతున్నారు. ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నెల రోజులుగా యోగా తప్ప మిగతావేవీ పట్టడం లేదనే చర్చ నడుస్తోంది. మంత్రులు అందరూ అదే పనిలో ఉన్నారు. అధికారులూ యోగాతోనే కాలం వెళ్లదీస్తున్నారు. పొగాకు రైతుల గోడు మాత్రం పట్టడం లేదు. బర్లీ పొగాకులో మాదిరిగానే ఇక్కడా మార్క్‌ఫెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A. No.187/2024
IN
O.S. No:88/2024

దొడ్డ సుబ్బులు మరియు ఒకరు... పిటిషనర్స్/ వాది
వర్సెస్
దొడ్డ సీతాకుమారి మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
మీరు 19వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన
వేమూరి వాణి భర్త మల్లికార్జున కేరాఫ్
వడ్డెల పెద్ద సుబ్బమ్మ, నివాసం గార్లపేట గ్రామం,
మద్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్.

పై పిటిషన్‌లో మీరు రెస్పాండెంట్/ దావాలో ప్రతివాది అయిఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది: 24-06-2025న ఉదయం గం.10-30ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీ తరుపు లాయర్ గారి ద్వారా గాని వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీపరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం: పొదిలి
తేది :19-06-25
వాయిదా తేదీ 24-06-2025.

ఇట్లు
బొమ్మరాజు సురేష్ కుమార్,
అడ్వకేట్,
పొదిలి (V)&(M),
ప్రకాశం జిల్లా.
ఫోన్ నెం:9866280305.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, పర్చూరు

IA. 578/2024
in
O.S. 123/2024

Between:-
మొలబంటి శ్రీనివాసరావు ...... పిటీషనర్
V/s
మంగ నెల్లూరి శ్రీమతి మరియు 2 ఇతరులు
... రెస్పాండెంట్స్

To
R2) మంగనెల్లూరి సునీల్ కుమార్,
S/o. లేటు సుబ్రమణ్యం
R3) మంగనెల్లూరి అనీల్ కుమార్
S/o లేటు సుబ్రమణ్యం
R/o డోర్ నెం:2-88, టూ పోర్షన్స్ స్టేర్డ్ బిల్డింగ్,
స్వర్ణ గ్రామం, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా

పై నెంబరు గల పిటీషన్ మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు IA నోటీసులు పంపినను చేరనందున ఈప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.23-06-2025 నఉదయం 10.30ని.లకువాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమునందు పిటీషన్ విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ :- 23-06-2025

ఇట్లు
వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు

'ప్రకాశం' రామయ్య ఇక లేరు

- హైదరాబాద్‌లో కన్ను మూత
- పలువురు సంతాపం

ఏప్రిల్ 1న జన్మదిన సందర్భంగా కంచర్ల రామయ్యను సన్మానిస్తున్న అభిమానులు (ఫైల్)

కంచర్ల రామయ్య (ఫైల్)

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ అధినేత కంచర్ల రామయ్య హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో కన్నుమూశారు. ఆరోగ్య సమస్యలు రావడంతో మే 7న కందుకూరు నుండి హైదరాబాదు కిమ్స్ హాస్పిటల్‌కు కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. డాక్టర్లు వైద్య సేవలు అందిస్తున్నారు. రామయ్య ఆరోగ్యం కుదుటపడి కందుకూరు తీసుకొస్తారని అందరూ భావిస్తున్న సమయంలో ఆయన శ్వాస విడిచారని తెలియడంతో ఇది నిజమా కాదా అని తెలుసుకోవడానికి ఆయన అభిమానులు, కందుకూరు ప్రాంత ప్రజలు ప్రకాశం కాలేజీలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్న వారు కుటుంబ సభ్యులకు ఫోన్లు చేయడం మొదలు పెట్టారు. రామయ్య చనిపోయాడని తెలియడంతో ఆయన సన్నిహితులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. వలేటివారిపాలెం మండలం అత్తంటివారి పాలెంకు చెందిన ఆయన కందుకూరు టిఆర్ఆర్ కాలేజీలో డిగ్రీ చదివారు. కందుకూరులో కొన్ని వ్యాపారాలు చేశారు. ఈనాడు జిల్లా విలేఖరిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. ఒంగోలు నుండి హైదరాబాదు ఈనాడు విలేఖరిగా బదిలీపై వెళ్లారు. రామయ్య జర్నలిస్టుగా పనిచేస్తున్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి తీవ్రంగా కృషి చేశారు. విలేకరిగా దగ్గుబాటి వెంకటేశ్వరరావుతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవారు. కందుకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దగ్గుపాటి వెంకటేశ్వరరావు రాజ్యసభ సభ్యులుగా ఉన్న సమయంలో నిధులను మంజూరు చేయించి పనులు చేయించారు. వెంకటేశ్వరరావు కేటాయించిన నిధులతో పట్టణంలోని ఓ ప్రాంతానికి అభివృద్ధి పనులు జరిగాయి. ఆ కృతజ్ఞతతో రామయ్య ఆ ప్రాంతానికి దగ్గుపాటి వెంకటేశ్వరరావు నగర్ పేరు పెట్టించాడు. 1989-94 మధ్య కందుకూరు ప్రాంతంలో తెలుగుదేశం కార్యక్రమాలు నిర్వహించడానికి ఎవరు సాహసించని సమయంలో కంచర్ల రామయ్య టిడిపి కార్యక్రమాలు నిర్వహించేందుకు కార్యకర్తలకు ఉత్సాహం నింపారు. ఆయన కూడా ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 1994లో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చింది. రామయ్య కందుకూరు నుండి అసెంబ్లీకి పోటీ చేయాలని ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రామయ్యకు అసెంబ్లీ టికెట్ రాలేదు. అయితే కందుకూరు మున్సిపల్ ఎన్నికలు జరిగేందుకు నిర్ణయించగా రామయ్యకు కందుకూరు మున్సిపల్ చైర్మన్‌గా పోటీ చేయడానికి అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు బి ఫామ్ ఇచ్చారు. అయితే అనివార్య కారణాలతో రామయ్య ఎన్నికల్లో పోటీ చేయలేకపోయారు. ఆ తర్వాత రామయ్య జర్నలిస్టుగా రాజీనామా చేసి పట్టణంలో తన మిత్రులతో కలిసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేశారు. పోరాటయోధుడు ప్రకాశం పంతులు పేరుతో కాలేజీ స్థాపించి గ్రామీణ ప్రాంతమైన కందుకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసి కాలేజ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారు. కాలేజీలో ఉన్నత విద్యను అందించి విద్యాబుద్ధులు నేర్పడంతోపాటు క్రమశిక్షణకు పెద్దపీట వేశారు. ఆడపిల్లలకు కాలేజీలో మంచి రక్షణ ఉంటుందనే పేరు తీసుకువచ్చారు. 24 గంటలు ఆయనే స్వయంగా కాలేజీని పర్యవేక్షించాడు. పిల్లలందరూ రామయ్యను డాడీ అని పిలిచే పరిస్థితి. పేద విద్యార్థులకు విద్యను అందించడానికి కృషి చేశారు. పత్రికల్లో పేదరికం వల్ల విద్యకు దూరమయ్యారని ఎవరైనా వార్త రాస్తే వెంటనే సంప్రదించి తన కాలేజీలో చేర్చుకొని చదువు చెప్పటంతో పాటు కొంతమందికి ఆర్థిక సహాయం చేశారు. జర్నలిస్టు పిల్లలకు ప్రకాశం కాలేజీలో రాయితీ ఇచ్చి చదివించారు. ఎవరైనా జర్నలిస్టులు ఆయనను కలవడానికి కాలేజీకి వస్తే క్షణాల్లో పిలిచి మాట్లాడే వ్యక్తి. తన రాజకీయ లక్ష్యం నెరవేరకపోవడంతో తన 2వ కుమారుడు కంచర్ల శ్రీకాంత్‌ను కందుకూరు జడ్పిటిసిగా అరంగేట్రం చేయించి ఎన్నికల్లో గెలిపించడంలో ఆయన వ్యూహాలు ఫలించాయి. రామయ్య అడుగుజాడల్లో తన కుమారుడు కొనసాగుతూ తూర్పు రాయలసీమ శాసన మండలి ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేసి రాజకీయ వారసుడు గానే శ్రీకాంత్ కొనసాగుతున్నారని చెబుతూ వచ్చారు.

వనిచేస్తున్న రామయ్య తెలుగుదేశం వీరాభిమాని,

ప్రజాశక్తి వీరాభిమాని రామయ్య

జర్నలిస్టుగా ఉన్న రామయ్య కందుకూరు పట్టణంలో ప్రకాశం కాలేజ్ ఏర్పాటు చేసిన తర్వాత ప్రజాశక్తికి వీరాభిమానిగా ఉన్నారు. నిత్యం ప్రజాశక్తిలో వచ్చే వార్తలు చదువుతూ విలేకరులతో మాట్లాడటం, సలహాలు, సూచనలు ఇస్తూ వచ్చారు. ప్రకాశం కాలేజీలో ప్రజాశక్తి ఏజెన్సీని నిర్వహించడానికి ఆయన సహకారం అందించారు. రామయ్య లేని లోటు ప్రజాశక్తికి తీరనిది.

బహుమతులు పొందిన విద్యార్థులతో నాయకులు

క్విజ్ వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేపల్లె నియోజకవర్గం తొలి శాసన సభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం అగ్ర నాయకులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 24వ వర్ధంతి సందర్భంగా 'రాజ్యాంగం విశిష్టత' అంశంపై క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీటిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వ్యాసరచనలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎస్ షైని, ఎస్ కుసుమ భార్గవి, సిహెచ్ జెస్సికా పాఠశాల హెచ్ఎం అరుణ కుమారి, సోషల్ ఉపాధ్యాయులు గుర్రం మురళీ మోహన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు అన్ని విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ దేశం కోసం, సమాజం కోసం పనిచేసిన నేతల జీవితాలు అధ్యయనం చేయాలని, తద్వారా చదువుల్లో ఉన్నతంగా రాణించడానికి దోహద పడుతుందని తెలిపారు.

ఎస్సై జనార్దన్‌ను కలిసిన టిడిపి నాయకులు

ఎస్ఐ జనార్దన్‌కు సత్కారం

ప్రజాశక్తి - వేటపాలెం

ఫ్రెండ్లీ పోలీసు విధానం కొనసాగించేందుకు గ్రామస్తుల సహాయ సహకారాలు తీసుకుంటానని ఎస్ఐ పి జనార్దన్ చెప్పారు. ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయనను టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జీడిపప్పు మాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జనార్దన్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారెంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటానని చెప్పారు. స్టేషన్ పరిధిలో ఫ్రెండ్లీ పోలీసు వాతావరణం ఉంటుందని అన్నారు. న్యాయం వైపు నిలబడి గ్రామానికి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొత్త నాగరాజు, అచ్చంశెట్టి భానుమూర్తి, సాయని లక్ష్మీనారాయణ, పింజల భార్గవరావు, చుండూరి భవాని శంకర్, గంటా సురేష్, ఎర్రవరపు దుర్గారావు, పల్లక సత్యనారాయణ, బాణాల ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

శిక్షణలో మాట్లాడుతున్న సిడిపిఓ సులోచన రాణి

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో ఇంకొల్లు, పావులూరు, ఇడుపులపాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు రికార్డుల నిర్వహణపై గురువారం శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సులోచన రాణి మాట్లాడుతూ అన్ని రకాల రికార్డులు ఎలా పూర్తి చేయాలనే విషయాలు వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ నిర్వహణ గురించి, విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, అంగన్వాడీ కేంద్రాల శుభ్రత గురించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు లీల, బేబీ, వాణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవాల పెంపకందారులకు రుణాలివ్వాలి

గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బుర్రి ఆంజనేయులు డిమాండ్

ప్రజాశక్తి - బాపట్ల

గొర్రెలు, మేకలు పెంపకం దారులకు పశుసంవర్ధక శాఖ ద్వారా సబ్సిడీపై రుణాలు మంజూరు చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బుర్రి ఆంజనేయులు కోరారు. జీవాల పెంపకం దారుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధుల బారిన పడితే అవసరమైన మందులు పశుసంవర్ధక శాఖ ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఈ మేరకు పశుసంవర్ధక శాఖ జెడిని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన జెడి ఉన్నతాధికారులతో సంప్రదించి మేకలు, గొర్రెల పెంపకం దారులకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో పశు వైద్యశాలలో అవసరమైన అన్ని రకాల మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గొర్రెలు, మేకలు పెంపకానికి సంబంధించి అవసరమైతే నేరుగా తమను సంప్రదించాలని జెడి బి వేణుగోపాల్ తెలిపారని ఆంజనేయులు చెప్పారు. సంఘం జిల్లా అధ్యక్షుడు శేషు, మసనం వెంకటేశ్వర్లు, డి ఎల్లమంద, ఆరుమల సుబ్బారావు, కర్లపాలెం మండల కార్యదర్శి వెంకటరావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న మేకలు గొర్రెల పెంపకం దార్లు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న చీరాల డిఎస్పి మహ్మద్ మొయిన్

దగ్గుబాటి విద్యా సంస్థల్లో 23న సైనిక్ స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక గంగవరం రోడ్డులోని దగ్గుబాటి విద్యా సంస్థల ఆవరణలో నూతనంగా సైనిక్ స్కూల్‌ను ఈ నెల 23న ప్రారంభించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు దగ్గుబాటి విద్యా సంస్థల చైర్మన్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు గోరంట్ల సుబ్బారావు తెలిపారు. ఇప్పటికే దగ్గుబాటి విద్యా సంస్థల్లో యుకెజి నుంచి పిజి వరకు వివిధ రకాల కోర్సులు చదువుకునే అవకాశం ఉంది. వీటికి తోడు నూతనంగా సైనిక్ స్కూల్ ప్రారంభంతో ఈ ప్రాంత విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, మూడు జిల్లాల కలెక్టర్లు, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, ఎంపీ తేన్నేటి కృష్ణ ప్రసాద్ హాజరవుతారని తెలిపారు.

డిసిఆర్ఎం కాలేజీ ప్రాంగణాన్ని పరిశీలించిన డిఎస్పి

స్థానిక దగ్గుబాటి విద్యా సంస్థల ఆవరణలో ఈనెల 23న సైనిక్ స్కూల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను చీరాల డిఎస్పి మహమ్మద్ మొయిన్ గురువారం పరిశీలించారు. ప్రారంభోత్సవానికి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాజమండ్రి, బాపట్ల ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, తెన్నేటి కృష్ణప్రసాద్, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు తోపాటు కలెక్టర్లు, ఇతర ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో బద్రత, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట సిఐ వి రమణయ్య, ఎస్ఐ జి సురేష్ ఉన్నారు.

డిఫెన్స్ క్యాంటీన్లలో మాజీ సైనికులకు ఉద్యోగాలివ్వాలి

ప్రజాశక్తి - బాపట్ల

డిఫెన్స్ క్యాంటీన్లలో మాజీ సైనికులకే ఉద్యోగాలు కేటాయించాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంధ్ర సాంబశివరావు ఆర్మీ అధికారులను కోరారు. ఆర్మీ అధికారికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 3న విడుదలైన ఆర్మీ క్యాంటీన్ ఉద్యోగాల నోటిఫికేషన్‌లో వివిధ కేటగిరిలకు సూచించిన ఉద్యోగాలను మాజీ సైనికులకు మాత్రమే కేటాయించాలని అన్నారు. దీంతో విశ్రాంత ఆర్మీ నిరుద్యోగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వరరావుతో కలిసి సికింద్రాబాద్‌లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్, తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియాలోని మిలటరీ ఉన్నతాధికారులు కల్నల్ వెటరన్ రామ్ ప్రకాష్, అసిస్టెంట్ క్వార్టర్ మాస్టర్ గార్డ్ లెఫ్టినెంట్ కల్నల్ భరద్వాజ్‌కు వినతి పత్రం అందజేశామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సైనికులు సిరివరం సురేంద్ర, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్మీ అధికారికి వినతిపత్రం అందిస్తున్న మాజీ సైనికులు

ప్రజాశక్తి 5
శుక్రవారం 20 జూన్ 2025

'తల్లికి వందనం' కోసం బారులు

- ఉదయం 7 గంటలకే క్యూ కడుతున్న మహిళలు
- రద్దీకి అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు

హెడ్‌పోస్టాఫీసులో బారులు తీరిన మహిళలు

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ

తల్లికి వందనం నగదును డ్రా చేసుకొనేందుఉ వందలాది మంది తల్లులు, బ్యాంకులు, పోస్టాఫీసుల వద్ద బారులు తీరుతున్నారు. గురువారం ఉదయం ఏడు గంటలకే ఒంగోలు హెడ్ పోస్టు ఆఫీస్ వద్ద తల్లులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. 2018 నుంచి పోస్టల్ శాఖలోనూ బ్యాంకింగ్ అతితక్కువ డిపాజిట్ తో సేవలు విస్తత పరచడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం వేలాది మంది వాణిజ్య బ్యాంకులతో పాటు ఐపిపిబి (ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకింగ్) ఖాతాలు ప్రారంభించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు పోస్టల్ శాఖ వారి ఖాతాలకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పిసిఎల్) లింక్ చేసే ప్రక్రియను చేపట్టడం వల్ల ఎక్కువ మంది తల్లులు పోస్టాఫీసుతో ఖాతాలు తీసుకున్నారు. ప్రభుత్వం గత శుక్రవారం తల్లికి వందనం పథకం నగదు వారి ఖాతాలకు జమ చేసింది . దీంతో ఖాతాదారులు డబ్బులు డ్రా చేసుకునేందుకు ఉదయం ఏడు గంటలకే హెడ్ పోస్టాపీసు వద్ద బారులు తీరుతున్నారు. గత రెండు రోజులుగా రోజుకు కనీసం 300 మంది ఖాతాదారులకు డబ్బులు అందజేసున్నట్లు సమాచారం రద్దీకి అనుగుణంగా కాష్ కౌంటర్లు పెంచారు. సమయం కూడా సడలించి సేవలు విస్తత పరచినట్లు పోస్టల్ అధికారులు తెలిపారు. బుధవారం సుమారు 350 మంది రూ.50 లక్షలు హెడ్ పోస్టాఫీసులో నగదు తీసుకున్నారు.

తల్లి మరణిస్తే డబ్బు ప్రభుత్వ ఖాతాకే....

తల్లికి వందనం పథకానికి సంబంధించిన డబ్బు ప్రభుత్వం తల్లుల ఖాతాలోకి జమ చేసిన సంగతి తెలిసిందే. దురదష్టవశాత్తు తల్లి మరణిస్తే డబ్బు ప్రభుత్వ ఖాతాలోకి తిరిగి జమ చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. చీమకుర్తి మండలం ఆర్ఎల్. పురానికి చెందిన ఒక ఖాతాదారు ఇటీవల మరణించగా, ఆమె భర్త తల్లికి వందనం నగదు కోసం ఒంగోలు హెడ్ పోస్టాఫీస్ బ్యాంకు విభాగంలో సంప్రదించారు. అధికారులు ఈ అంశాన్ని వెల్లడించారు. ప్రభుత్వం సడలింపు ఇస్తే డబ్బులు కుటుంబసభ్యులకు అందజేస్తామని తెలిపారు.

అదనపు కౌంటర్లు ఏర్పాటు : వంశీకృష్ణ, సీనియర్ మేనేజర్ తల్లికి వందనం డబ్బు చెల్లించడం కోసం ఖాతా దారులను దష్టిలో ఉంచుకుని అదనం కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఐపిపిబి సీనియర్ మేనేజర్ వంశీకష్ణ తెలిపారు. ఖాతాలు తెరవడానికి మరో 4 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఎంక్వయిరీ కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లికి వందనం డబ్బులు ఖాతాలో పడిన విషయం తెలుసుకునేందుకు 7799022509 సెల్ నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి సమాచారం తెలుసుకోవచ్చుని ఆయన తెలిపారు.

సంక్షేమ హాస్టళ్లను అభివద్ధి చేయాలి

మంత్రి నారా లోకేష్‌కు కొల్లా మధు విజ్ఞప్తి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సంక్షేమ హాస్టళ్ళను కార్పొరేట్ స్థాయిలో అభివద్ధి చేయాలని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు రాష్ట్ర విద్యా, ఐటి శాఖా మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 45 సంవత్సరాలుగా ఎస్‌టి, ఎస్‌టి, బీసీ హాస్టళ్ల తీరులో మార్పు రావడం లేని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రాల్లో హాస్టళ్ళ లో ఉండి చదివిన వారిలో అనేక మంది ఐఎఎస్, ఐపిఎలు, ఉన్నతాధికారులు, అధికారులుగా, ఉద్యోగులుగా, వార్డెన్లుగా, రాష్ట్ర మంత్రులుగా ఎదిగారు వారు పర్యవేక్షించే హాస్టళ్ళ తీరు అధ్వానంగా ఉందన్నారు. కనీస వసతులు కూడా లేవన్నారు. ఇప్పటికైనా స్పందించి హాస్టలను అభివృద్ధి చేసి, అని వసతులు కల్పించాలని ఆయన కోరారు.

యోగాపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి- కొత్తపట్నం

11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ఈతముక్కల జడ్‌పి ఉన్నత పాఠశాలలో యోగాసానాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. చెంచు పున్నయ్య మాట్లాడుతూ విద్యార్థులకు యోగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరు వందల మంది విద్యార్థులు, వ్యాయాయ ఉపాధ్యాయులు యశోద, దేవేష్టం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చనిపోయిన వ్యక్తి తీసుకున్న రుణం చెల్లించాలని ..

బ్యాంకు అధికారుల ఒత్తిడి

- నగదు చెల్లించక పోతే కేసు పెడతామని బెదిరింపులు
- ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారుల తీరిది..

దర్శిలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు

ప్రజాశక్తి-దర్శి

చనిపోయిన వ్యక్తి తీసుకున్న రుణం చెల్లించాలని, లేక పోతే కేసు పెడతామని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధికారుల ఓ కుటుంబాన్ని బెదిరింపులకు గురిచేశారు. ఈ ఘటన దర్శిలో చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... దర్శి పట్టాణానికి చిలకచర్ల శ్రీనివాసరావు అనే వ్యక్తి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో 2016 లో రూ.లక్ష రూపాయల వ్యక్తిగత రుణం తీసుకున్నాడు. 10 నెలల క్రితం ఆయన చనిపోయాడు. దాదాపు 9 సంవత్సరాల క్రితం తీసుకున్న రుణం శ్రీనివాసరావు అనారోగ్యంతో చనిపోయాడు. శ్రీనివాసరావు ఇంటికి బ్యాంకు అధికారులు వారం రోజుల క్రితం వచ్చారు. శ్రీనివాసరావు రూ.లక్ష రూపాయల రుణం తీసుకున్నాడని, ఆ నగదు చెల్లించాలని ఆయన భార్య కుమారి ఒత్తిడి తెచ్చారు. తన భర్త రుణం తీసుకున్న విషయం గుర్తించి తనకు చెప్పలేదని, మీరు ఎప్పుడు చెప్పలేదని, తెలియని రుణం ఎలా చెల్లిస్తానని ఆమె పేర్కొన్నారు. మళ్లీ బ్యాంకు అధికారులు గురువారం వచ్చి రుణం చెల్లించకపోతే కేసులు పెడతామని బెదిరించారు. సంతకం పెట్టాలని ఆమెపై ఒత్తిడి తెచ్చారు. లేనిపక్షంలో కేసులు పెట్టి పోలీస్‌స్టేషన్‌కు పంపుతామని ఒత్తిడికి గురిచేశారు. బ్యాంకుల ద్వారా సామాన్యులకు రుణం ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. ఇన్సూరెన్స్ ఉందో లేదో చెప్పకుండానే బ్యాంకు అధికారులు కుమారిపై ఒత్తిడి తెస్తున్నారు. రుణం తీసుకున్నారో లేదో తెలియకుండా ఏ విధంగా చెల్లిస్తారని చుట్టుపక్కల వారు చర్చించుకుంటున్నారు.

అధికారులు వివక్ష చూపుతున్నారు..!

గిరిజన సర్పంచి ఆవేదన

ప్రజాశక్తి- నాగులుప్పపాడు

తాను గిరిజన సర్పంచి అయినందున అధికారులు తన పట్ల వివక్ష చూపడం బాధాకరమని ఉప్పుగుండూరు గ్రామ సర్పంచి దేవరకొండ జయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మొదటి నుంచి అధికారులు తన పట్ల వివక్షత చూపుతున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు తనకు గౌరవం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీకి సంబంధించిన ఇంటిపన్నులు, ఇతర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల గురించి అడిగితే చెప్పడం లేదన్నారు. దేనికి ఎంత ఖర్చుచేసింది కూడా చెప్పకుండా అవినీతికి తెరలేపుతున్నారన్నారు. తనకు చెక్కు పవర్ పోవడానికి వారే కారకులని తెలిపారు. తాను కోర్టును ఆశ్రయించి అవినీతితో తనకు ఎలాంటి సంబంధంలేదని చెప్పి తిరిగి చెక్కుపవర్ తెచ్చుకున్నట్లు తెలిపారు. ఇటీవల బదిలీపై వెళ్ళిన కార్యదర్శి కిరణ్ కుమార్ మార్చినెలలోనే వసూలైన ఇంటిపన్నుల సంబంధించి నగదు వివరాలు చెప్పలేదన్నారు. బిల్లుకలెక్టర్ల ద్వారా ఫిబ్రవరి. మార్చిలో సుమారు రూ.5 లక్షల మేర వసూలైనట్లు సమాచారం ఉందన్నారు. ఆ నగదు ట్రెజరీకి జమ చేసారా లేదా అనే అనుమానం కలుగుతుందన్నారు. పంచాయతీలో నిధులు ఉన్నప్పటికి పారిశుధ్య కార్మికులకు మూడునెలల నుంచి జీతాలు పెట్టకపోవడం పట్ల మరింత అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు జీతాలు పెట్టక పోగా తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను గతంలో చేసిన పనులకు సంబంధించి రావాల్సిన బిల్లులకు తీర్మానం పెట్టకుండా అధికార పార్టీ నాయకులతో కుమ్మకై తనను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు జరిపి నిధుల దుర్వినియోగం అయ్యోలేదో తేల్చి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

మాట్లాడుతున్న జయమ్మ

భూత వైద్యులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఒంగోలు పట్టణంలో భూతవైద్యం పేరుతో అమాయకులను మోసగించేవారిని వారిని ఖఠినంగా శిక్షించాలని భారత హేతువాదసంఘ జిల్లా అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య గురువారం ఎ ప్రకటన లో డిమాండ్ చేశారు. గతంలో ఒంగోలు చుట్టుప్రక్కల భూతవైద్యులకు మంచిగిరాకి ఉందని, అది ఇపుడు పట్టణంలోకి ప్రవేశించిందన్నారు. మానసికంగా కొంచెం బాగాలేకపోయినా వారిని కొంతమంది ఆర్ఎంపి డాక్టర్లుగా చెప్పుకునేవారు నమ్మించి భూతవైద్యులను రప్పించి వీరిచేత భూతవైద్యులకు భారీగా నగదు ఇప్పిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఆర్ఎంపిలు మానసిక రోగులను అనుభవజ్ఞులైన వైద్యులవద్దకు తీసుకెళ్లకుండా భూతవైద్యుడి తీసుకొచ్చిన నిలువునా మోసగిస్తున్నట్లు ఆరోపించారు. కుటుంబసమస్యలతో బాధపడుతున్న ఓ మహిళను ఇటీవల భూతవైద్యుడి చేత హింసించిన ఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. ఒంగోలులో సాయి అనే వ్యక్తి ఆర్ఎంపి ముసుగులో అరాచకాలు చేస్తున్నట్లు తెలిపారు. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని వెంకట సుబ్బయ్య తెలిపారు.

టిడిపి గ్రామ కమిటీలు నియామకం

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలో టిడిపిని బలోపేతం చేయాలని కొండపి నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు తెలిపారు. జరుగుమల్లి మండలం చింతలపాలెం, వావిలేటిపాడు, జరుగుమల్లి గ్రామ కమిటీలు, బూత్ ఇన్‌ఛార్జులను టిడిపి జరుగుమల్లి అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో నియమించారు. పరిశీలకులుగా ప్రభాకర్ రావు, అడకా స్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోటు మురళి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నరాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

నేడు పొగాకు కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- మద్దిపాడు

మండల పరిధిలోని గార్లపాడులో ఏర్పాటు చేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఎఒ స్వర్ణలత తెలిపారు. గార్లపాడులో గోడౌన్‌ను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా పొగాకును కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గార్లపాడులోని గౌడౌన్‌లో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏవో ఎస్. శ్రీనివాసరావు, మార్కెట్ డిఎం కె. హరికష్ణ, తహశీల్దారు ఆదిలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షా పత్రాలు అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులు సేంద్రీయ వ్యవసాయం ద్వారా నాణ్యమైన కూరగాయలను పండించాలని జరుగుమల్లి ఎఒ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండలంలోని వావిలేటిపాడు, చింతలపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ భూసార పరీక్షల వల్ల ఉపయోగాల గురించి వివరించారు. అంతనం భూసార పరీక్షా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు నరాల సోమయ్య , రైతు సేవా సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా రామమోహన్, పాత శింగరాయకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పి.శారద గురువారం భాద్యతలు స్వీకరిచారు. మూలగుంటపాడులో పని చేస్తున్న రామారావు నెల్లూరు జిల్లా వింజమూరుకు బదిలీపై వెళ్లారు. పాత శింగరాయకొండలో పనిచేస్తున్న ఎ.శ్రీనివాసరావు ఉప్పుగుండూరు పంచాయతీకి బదిలీ అయ్యాడు.

యోగాతో ఆరోగ్య స్థితి మెరుగు: కలెక్టర్

ప్రజాశక్తి- చీరాల

యోగా వలన ఆరోగ్యం, మానసిక స్థితి, శరీర దారుఢ్యం మెరుగు పడుతుందని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. మండలంలోని వాడరేవు రోడ్డులోని నగరవనంలో జిల్లా స్థాయి యోగా అవగాహన కార్యక్రమంలో ఆయనతోపాటు శాసన సభ్యులు కొండయ్య యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రపంచం అంతా జరుపుకుంటుందని అన్నారు. ప్రాచీనమైన భారతదేశంలో రూపొందించిన ప్రక్రియ యోగాఅని తెలిపారు. దైనందిన జీవితంలో మానవులు యోగా సాధన చేస్తే శరీరం ఆరోగ్యంగా, మానసిక స్థితి సమతుల్యతతో ప్రయోజన కరంగా ఉంటుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి ఆమోదించి జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. 2014 నుండి 172 దేశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. యోగపట్ల అనేక దేశాలు ఆకర్షితులై యోగా చేస్తున్నారని అన్నారు. గతంలో గుజరాత్‌లో 1.53 లక్షల మందితో ఒక యోగ కార్యక్రమాన్ని నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదైనదని తెలిపారు. ఏపి సిఎం చంద్రబాబు మన రాష్ట్రంలో అత్యంత భారీగా ఒక మాస్ యోగ నిర్వహించి ఆ చరిత్రను తిరగరాయడానికి జూన్ 21న విశాఖపట్నం ఆర్‌కె బీచ్ నుండి శ్రీకాకుళం వరకు 5లక్షల మందితో యోగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆ రోజు ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో యోగా కార్యక్రమాలను మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామాపురం బీచ్, సూర్యలంక బీచ్‌లో 10 వేల మందితో యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరూ ఆరోగ్యం వంతులుగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమం చేపట్టారని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ జి గంగాధర్ గౌడ్, డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావు, వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ విజయమ్మ, ఆయుష్ జిల్లా అధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు, ఆర్‌డిఒ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

యోగా హాసనాలు చేస్తున్న కలెక్టర్ వెంకట మురళి, ఎమ్మెల్యే కొండయ్య

అద్దంకి : జూన్21న విశాఖ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపిడిఒ బి సింగయ్య తెలిపారు. అందులో భాగంగా పట్టణంలో యోగా కార్యక్రమాలు జరుగు తాయని తెలిపారు. ఈపాటికే యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు జూన్ 21. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. అందుకే ఈ రోజునే అంతర్జాతీయ యోగా దినంగా జరుపుకోవాలని ఐక్య రాజ్య సమితి సాధారణ సభలో 2014లో ప్రతిపాదించగా ఆమోదం తెలిపింది.

పర్చూరు : ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక రుగ్మతలు తగ్గించుకోవచ్చని హెూమియో డాక్టర్ డి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ఎస్ఎఫ్ఎస్ స్కూల్, నాగులపాలెంలోని బధిరుల పాఠశాల, శాతవాహన హై స్కూల్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులం, నూతలపాడులోని ఎంపిపి స్కూల్, విజ్ఞాన్ హై స్కూల్, వృద్ధాశ్రమంలోని వృద్ధులు, విద్యార్థినీ, విద్యార్థులకు యోగపై గురువారం అవగాహన కల్పించారు. విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. కార్యక్రమంలో నూతలపాడు ఆయుర్వేదం డాక్టర్ డి శ్రీనివాసరావు, ఎంఈఓ2 పి వెంకట రామయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కె వెంకటకృష్ణ

కౌలు గుర్తింపు కార్డుతో ప్రయోజనం

ప్రజాశక్తి - అద్దంకి

కౌలు గుర్తింపు కార్డుతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని కలవకూరు, సింగరకొండపాలెం రైతు సేవా కేంద్రాల్లో గురువారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. పావలా వడ్డీ, గిట్టుబాటు ధర, ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా వంటి పథకాలు కౌలు కార్డుల ద్వారా అందుతాయని తెలిపారు. పొగాకు పంట ఈ ఏడాది సాగు చేయరాదని సూచించారు. నల్లబర్లీ పొగాకు ఉన్న రైతులు మండలంలో 187 మంది ఉన్నారని తెలిపారు. వారి వద్ద ప్రస్తుతం 3వేల క్వింటాలు వరకు నిల్వ ఉన్నదని తెలిపారు. ఈ మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో విఎఎ సాయిబాబు, మస్తానరావు, స్వాములు, చింత వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

శంకరరావుకు నివాళులర్పిస్తున్న అశోక్ బాబు

శంకరరావుకు నివాళి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు తాతా శంకరరావు (52) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు గురువారం శంకరరావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైసిపి మండల కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, తులసి రంగారావు, జొన్నాదుల శరత్, పంచుమర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

వరుసగా ఢీ కొన్న లారీలు

వరుసగా ఢీకొన్న లారీలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఒంగోలు కర్నూలు రోడ్డులోని దివ్యసాయి శ్రీనిధి అపార్ట్మెంట్లో నివాసం ఉండే పెడనబ్బాయి శెట్టి వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరు వెళ్లి తిరిగి ఒంగోలు వస్తున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ట్రక్ పార్కింగ్ వద్ద రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న క్రమంలో కారు ఒక్కసారిగా నెమ్మదించడంతో వెనుకనే అతివేగంగా వస్తున్న టిప్పర్ లారీ ఢీ కొట్టింది. అదే సమయానికి ఆ టిప్పర్ లారీని మరో కంటైనర్ లారీ వచ్చి బలంగా ఢీ కొట్టడంతో మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న హైవే మొబైల్ పెట్రోలింగ్ నాయక్ ప్రమాదం గురించి స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి అక్కడ ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

స్థానిక యూనియన్ బ్యాంక్ శాఖను ఆ బ్యాంకు డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాంకు సిబ్బందితో సమావేశమై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. బ్యాంకులో ఖాతాదారుల సంఖ్య పెంచాలని, ఖాతాదారులతో మర్యాదగా నడుచుకోవాలని, ఖాతాదారులకు బ్యాంకు ద్వారా అందుతున్న సేవలను వివరించారు. డిఆర్ఎంను ప్రజాశక్తి మాట్లాడుతూ మూడు బ్యాంకులను విలీనం చేయడం వలన నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు పొందే అవకాశాలు తగ్గిపోయాయని అడగగా అలాంటిదేమీ లేదని బదులు ఇచ్చారు. బ్యాంకుల విలీనం వల్ల ఖాతాదారులకు మేలైన సేవలు అదిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకుల విలీనం వల్ల బ్యాంకు మూలధన పెట్టుబడి పెరిగి బ్యాంకు సేవలు లేని ప్రాంతాలకు విస్తరించ గలుగుతున్నామని అన్నారు. ఆంధ్ర బ్యాంకు విలీనం కాకముందు బ్యాంకు చార్జీలు ఖాతాదారుల మీద తక్కువ శాతం పడేవని అనగా డిఆర్ఎం విలీనం తర్వాత అప్పటి కంటే ఇప్పుడు ఇంకా చార్జీలు తగ్గించామని అన్నారు. డిఆర్ఎం ఖాతాదారులు, రైతులు, ఎస్‌హెచ్‌జి మహిళలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో బ్యాంకు మేనేజర్ వీరయ్య, బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ యశ్వంత్ కుమార్, ఆర్‌డిఓ అభిలాష్, ఎల్‌బిఒ రాజేష్, సిఎస్ఎ యశ్వంత్ కుమార్, స్పెషల్ సిఎస్ఎ సాంబశివరావు, సీనియర్ సిఎస్ఎ ఉదయ్ సాయి కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఆర్ఎం శ్రీనివాసరావు

మృతవీరుల సంస్మరణ సభ కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

1985 జూలై 17న జరిగిన కారంచేడు దారుణ మారణకాండ యావత్తు దేశాన్ని ఎంతగానో ప్రభావితం చేసిందని, ఈ సంఘటనతో దేశంలో మొదటిసారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ప్రివెన్షన్ చట్టం రూపుదిద్దుకుందని కారంచేడు బాధిత పోరాట కార్యనిర్వహణ కమిటీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని విజనగర కాలనీలోని కారంచేడు మృత వీరుల రుధిర క్షేత్రం వద్ద గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా జూలై 17న జరిగే సభకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సంబంధించిన కరపత్రం మృతవీరుల రుధిర క్షేత్రం వద్ద ఆవిష్కరించారు. కారంచేడు ఘటన తర్వాత నేడు దళితులు ఆత్మగౌరవంతో బతకడానికి మూలం అయిందని అన్నారు. అగ్రకులాధిపత్యాన్ని ఎదిరించి నిలబడి మృతి చెందిన అమరుల త్యాగమని అన్నారు. కార్యక్రమంలో దుడ్డు భాస్కరరావు, తేళ్ల వెంకటస్వామి, బుడంగుంట్ల లక్ష్మీనరసయ్య, గొర్రెపాటి రవి కుమార్, గ్రామ పెద్ద తేళ్ల ప్రసాద్, తేళ్ల చైతన్య, దుడ్డు వందనం, తేళ్ల వంశీ, తేళ్ల రాంబాబు, దుడ్డు రవీంద్ర, దుడ్డు చక్రవర్తి, పిల్లి వెంకటేష్, దుడ్డు వందనం పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న పోరాట కమిటీ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్థానిక హుస్సేన్ ట్రేడర్స్ సిమెంట్ షాపు నిర్వహిస్తున్న పఠాన్ హుస్సేన్ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న మసీదులో నమాజ్‌కు వెళ్లి తిరిగి సిమెంట్ షాపుకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుంటూరు వైపు నుంచి ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదగా మార్టూరు సర్వీస్ రోడ్డులోకి మలుపు తిప్పుతున్న ఐషర్ లారీ అటుగా బైకుపై వెళ్తున్న హుస్సేన్‌ను నిర్లక్ష్యంగా ఢీ కొట్టాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రుడిని 108 వాహనంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం గుంటూరు తరలించారు. ప్రమాదానికి కారణమైన ఐషర్ లారీని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ షేక్ సైదా తెలిపారు.

వెంకటేశ్వరరావుకు నివాళులర్పిస్తున్న ఆనందబాబు

టిడిపి నాయకులు 'కూనంనేని' మృతి

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం నడిగడ్డపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కూనంనేని వెంకటేశ్వరరావు (80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేశ్వరరావు మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు జెడ్‌పి ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టీనా, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్, చుండూరు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటి ఎంపిడిఒ కృష్ణ

పారిశుధ్యం నిర్వహించాలి

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతరం సచివాలయం నందు డిప్యూటీ ఎండిఒ పిటివి కృష్ణ సిబ్బందితో గురువారం సమావేశం అయ్యారు. పారిశుధ్యం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. తాగునీటి వనరులు క్లోరినేషన్ చేయాలని చెప్పారు. సీజనల్ వ్యాధులు ప్రభల కుండా పారిశుద్యం సక్రమంగా నిర్వహించే విధంగా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పరిశుభ్రత పాటించాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్ బాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ భారతి పాల్గొన్నారు.

ఇళ్ల వద్దకు వెళ్లి రేషన్ అందజేయాలి

ప్రజాశక్తి- సంతమాగులూరు

ఈనెల 26 నుండి దివ్యాంగులకు, 65ఏళ్లు నిండిన వారికి రేషన్ షాపు డీలర్లు వారి ఇంటి వద్దకే వెళ్లి సరకులు అందజేయాలని తహశీల్దారు కె రవిబాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో రేషన్ డీలర్ల సమావేశం గురువారం నిర్వహించారు. అక్రమాలకు పాల్పడితే 6ఏ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

నాటు సారా రహితంగా గుడ్డికాయలంక

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని గుడ్డికాయలంక గ్రామాన్ని నాటు సారా రహిత గ్రామంగా తహశీల్దారు మోర్ల శ్రీనివాసరావు గురువారం ప్రకటించారు. సారా తయారీ దారులు 15మందిని బైండోవర్ చేసి వారికి ప్రత్యామ్నాయ మార్గాలు అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సారా రహిత గ్రామంగా మారడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. డిస్టిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎవరైనా నాటుసారా సంబంధిత కేసుల్లో పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. నాటుసారా తయారు చేసినా, రవాణా చేసినా, నిల్వ చేసినా, అమ్మకాలు జరిపినా 14405 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ ఆర్ దివాకర్, ఎస్ఐ రాజ్యశ్రీ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ద్వారా మందులు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

దీర్ఘకాలిక క్యాన్సర్ బారిన పడి చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగికి రెడ్ క్రాస్ ప్రతినిధులు ఉచితంగా మందులు గురువారం పంపిణీ చేశారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కలెక్టరును వైద్య సహాయం అర్థించిన చీరాలకు చెందిన సాయి ప్రభాకర్‌కు కలెక్టర్ ఆదేశాల మేరకు రెడ్ క్రాస్ ద్వారా నెలరోజులకు సరిపడా మందులు అందజేశారు. అదేవిధంగా ప్రతినెలా ఉచితంగా మందులు అందజేయనున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి బివిఎస్ నారాయణ భట్టు తెలిపారు. కార్యక్రమంలో మూర్తి, నవనీతం, జాషువా, లావణ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

ప్రజాశక్తి - కొల్లూరు

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని నక్కపాయ రోడ్డులో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం కొల్లూరు గ్రామానికి చెందిన చొప్పర నాంచారయ్య (44) స్థానిక ఇటుక బట్టిలో ట్రాక్టర్ నడుపుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. డ్రైవర్ ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని లక్ష్మీపురం సమీపంలో పాత మాగులూరు పొలిమేర వద్ద గుంటూరు, కర్నూలు రహదారిపై గురువారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఆరుగురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం విజయవాడ నుండి శ్రీశైలం వెలుతున్న ఆర్టీసీ లగ్జరీ బస్సు లక్ష్మీపురం దాటుతున్న సమయంలో తణుకు నుండి కెమికల్ లోడుతో నంద్యాల వెలుతున్న లారీ రోడ్డు మార్జిన్‌లో ఆపుకోగా బస్సు వేగంగా ఢీకొంది. దీంతో 3వ సీట్లో కూర్చున్న దూదేకుల హుస్సేన్ (54) తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో మరో ఆరుగురికి గాయాలు అయ్యాయి. మృతి చెందిన దూదేకుల హుస్సేన్ అనంతపురం రూరల్ మండలానికి చెందినవాడు. సొంత పనుల నిమిత్తం విజయవాడ వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురయ్యాడు. బస్సు ముందు భాగం నుజ్జు నుజ్జయింది. హుస్సేన్ భార్య ఆశాబి ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - నగరం

మండలంలోని కారంకివారిపాలెం పంచాయతీ పీటవారిపాలెంలో గత సోమవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దూళిపూడి వెంకటేశ్వరరావు, ధూళిపూడి గోపి, అంజి బాబు, ధూళిపూడి వెంకట నాగ సాయి ఇళ్లు, అంగలకుదురి పున్నారావు బైకు అగ్నికి ప్రమాదంలో కాలిపోయాయి. వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరు గణేష్ బాధితులను పరామర్శించారు. రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. వైసిపి కన్వీనర్ రామకృష్ణ రూ.5వేలు పీటవారిపాలెం పీట మోహన్ కావలసిన వస్తువులు, సరుకులు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చిమట బాలాజీ, నగరం, నిజాంపట్నం కన్వీనర్లు ఇంకొల్లు రామకృష్ణ, యార్లగడ్డ రాంబాబు, శేషగిరిరావు, యార్లగడ్డ మదన్, పీట మోహన్, లుక్కా బాపనయ్య పాల్గొన్నారు.

ఇంకొల్లు, పంగులూరులో కొనుగోళ్లు ప్రారంభించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు

హెచ్‌డి బర్లీ పొగాకు కొనుగోలు పర్చూరు మార్కెట్ యార్డులో గురువారం ప్రారంభించినందుకు రైతు సంఘం తరపున జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పొగాకు కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టకుండా ప్రతిరోజు కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు ఆలస్యమై రైతులు ఇబ్బంది పడుతున్నందున క్రమం తప్పకుండా ప్రతిరోజూ కొనుగోలు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన పొగాకు చెక్కులు మార్క్‌ఫెడ్, మార్కెట్ అధికారులు కారణాలు చెప్పి వెనక్కి పంపకుండా కొనుగోలు చేయాలని కోరారు. తేమ శాతం ఎక్కువగా ఉంటే రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రంలోనే పొగాకు చెక్కులు తిరగదొక్కుకునే అవకాశం ఇవ్వాలని అన్నారు. చెక్కులు తిరస్కరించి వెనక్కి పంపిస్తే అసలే అప్పులపాలై ఇబ్బందుల్లో ఉన్న రైతులకు ఖర్చు అదనంగా భారంగా మారుతుందని తెలిపారు. ఇంకొల్లు, పంగులూరులో కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని

రైతు సంఘం కార్యదర్శి తలపనేని, కందిమళ్ల

కోరారు. గతంలో ప్రకటించిన విధంగా జిల్లాలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఇంకొల్లు, పంగులూరు మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు తక్షణమే తెరవాలని డిమాండ్ చేశారు. ఒక్క కొనుగోలు కేంద్రంతో కాలయాపన చేస్తే వ్యవసాయ సీజన్లు ప్రారంభమై రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పర్చూరు తోపాటు ఎక్కువగా ఇంకొల్లు, యద్దనపూడి ప్రాంతాలు, అద్దంకి నియోజకవర్గం పంగులూరులో రైతులు హెచ్చిబర్లి పొగాకు సాగు చేశారని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా వెంటనే ఆ కేంద్రాలను తెరవాలని అన్నారు.

విశాఖకు యోగా వేదికపై పంగులూరు విద్యార్థులు

ప్రజాశక్తి - పంగులూరు

ఈనెల 21న విశాఖపట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం వేదికపై మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యోగ విద్యార్థి నాయపాము శృతి పాల్గొనేం దుకు అధికారులు ఆహ్వానించారు. దీంతో ఆమె గురువారం విశాఖపట్నంకు బయలు దేరి వెళ్లారు. పాఠశాల పిడి ప్రతిమ విశాఖపట్నంలో జరిగే యోగ ఉత్సవంలో పాల్గొనేందుకు శృతిని తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. శృతి ప్రస్తుతం 7వ తరగతి పూర్తి చేసుకుని 8వ తరగతిలో చేరింది. శృతి ఇటీవల జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగిన యోగాంధ్రలో యోగాసన, సూర్య

ఆసనాలు ప్రదర్శిస్తున్న శృతి

నమస్కారం, ప్రణాయామం, ధ్యానం పోటీల్లో పాల్గొని ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 16న విజయవాడ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 3వ బహుమతి సాధించింది. రాష్ట్రస్థాయిలో బహుమతి సాధించడంతో ఈనెల 21న విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా ఉత్సవంలో పాల్గొనేందుకు అవకాశం దక్కింది. ప్రధాని నరేంద్ర మోడీతో వేదికపై పాల్గొనే అవకాశం దక్కిందని చందలూరు పాఠశాల పిడి ప్రతిమ తెలిపారు. శృతి గత రెండేళ్ల నుండి యోగాలో జరిగే అనేక పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించింది. విద్యార్థిని శృతిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు అభినందించారు.

అంగన్‌వాడీ పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్‌వాడీ పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సిడిపిఓ ఏం సుచిత్ర తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు అంగనవాడి కార్యకర్తల సమావేశ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ మెటీరియల్ తయారు చేసి అంగన్వాడీ సెంటర్ నందు ఉంచడమే కాకుండా మదర్స్ గ్రూలు ఏర్పాటు చేసి పిల్లలు చేసిన కార్యక్రమాలను గ్రూప్స్ ద్వారా ప్రతి రోజు తల్లులకు పంపించాలని సూచించారు. 5వ తేదీ లోపు కేంద్రాలకు స్టాకు చేరుతుందని తెలిపారు. 9వ తేదీ కల్లా స్టాక్ అన్ని కేంద్రాలకు పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రథమ్ కోఆర్డినేటరు త్రివేణి, సిహెచ్ హిమబిందు, సూపర్వైజర్లు టి రాధిక, ఎస్ సునీత, విజయలక్ష్మి, మంజుల, నాగలక్ష్మి, అరుణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిల్కారి ప్రోగ్రాంపై ఆశా కార్యకర్తలకు గురువారం శిక్షణ నిర్వహించారు. కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు కిల్కారి కాల్ సేవలపైన ఆశ, ఎఎన్ఎం, వైద్యశాల సిబ్బందికి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే కిల్కారి కాల్ నెంబర్ 01244451660, ఈ కాల్ నెంబర్‌ను గర్భిణీలు, బాలింతల మొబైల్‌లో సేవ్ చేసుకున్నట్లయితే కాల్ వచ్చినపుడు పూర్తిగా సమాచారం వినగలుగుతారని అన్నారు. ఒక వేళ మరల తిరిగి ఆ సమాచారాన్ని వినాలి అంటే 14423 టోల్ ఫ్రీ నెంబర్‌కు చేసి వినవచ్చని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మ సుహానా, ఎంపిహెచ్ఈఓ కె నాగేశ్వరావు, ఎంపిహెచ్ఎస్ వై శ్రీనివాస్, హెచ్‌బిపి రాజ్యలక్ష్మి, రూస్వీరాణి పాల్గొన్నారు.

సింగిల్ ఎల్పీఎంలుగా మార్చుకోండి

ప్రజాశక్తి - పంగులూరు

ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాల అమలు కోసం జాయింట్ ఎల్‌పిఎంగా ఉన్నవారు సింగిల్ ఎల్‌పిఎంగా మార్చుకోవాలని తహశీల్దారు పి సింగారావు అన్నారు. తహశీల్దారు కార్యాలయంలో సర్వేయర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు ఉన్నప్పటికీ జాయింట్ ఎల్‌పిఎం వలన వారి పేరు మీద ఎక్కువ భూమి చూపిస్తుందని, అందువలన ఈ పథకానికి అనర్హులుగా మిగిలి పోతున్నారని అన్నారు. పది రోజుల్లో విడగొట్టుకొని సింగిల్ ఎల్‌పిఎంలుగా మారాలని చెప్పారు. ఈ ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు అర్జున్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, గ్రామాల సర్వేయర్లు పాల్గొన్నారు.

రుణాలు రికవరీ చేస్తేనే మళ్లీ రుణం

ప్రజాశక్తి - పంగులూరు

డ్వాక్రా మహిళలు తీసుకునే అనేక రకాల రుణాలు రికవరీ చేయడంలో గ్రామ సంఘాల పాత్ర కీలకంగా ఉండాలని ఏపిఎం జ్యోతి ప్రసాద్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం జరిగిన మండల సమైక్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త వారికి రుణాలు ఇచ్చేందుకు ఇది ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గ్రామైక్య సంఘాలు, మండల సమైక్య ఇందులో కీలక పాత్ర పోషించాలని కోరారు. రుణాల వసూళ్లు ఎంత వేగంగా జరిగితే అంత వేగంగా రుణాలు పొందే అవకాశం ఉందని అన్నారు. కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ నాగ శంకర్, సీసీలు చంద్రశేఖర్, సురేష్, సాల్మన్, మండల సమైక్య అధ్యక్షురాలు బత్తుల మాధవి, కార్యదర్శి వజ్రాల కమలాదేవి, వివిధ గ్రామాలకు చెందిన గ్రామైక సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా గ్లోరియా

ప్రజాశక్తి - బాపట్ల

ఆర్‌డిఓగా పనిచేస్తున్న పి గ్లోరియా డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పొందారు. ఈ మేరకు రెవిన్యూ శాఖ నుండి గురువారం ఉత్తర్వులు అందాయి. బాపట్ల జిల్లా ఏర్పాటైన అనంతరం తొలి ఆర్‌డిఓగా రవీంద్ర పని

పి గ్లోరియా

చేశారు. ఆయన స్థానంలో చిత్తూరు జిల్లా నుండి గ్లోరియా బదిలీపై వచ్చారు. 2002లో తహశీల్దారుగా ఉద్యోగం ప్రారంభించిన ఆమె వివిధ ప్రాంతాల్లో పని చేశారు. 2011లో డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది కరీంనగర్, ఒంగోలు, గుంటూరులో పని చేశారు. చిత్తూరు జిల్లా పరిషత్ సిఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమెను బాపట్లకు ఆర్‌డిఓగా బదిలీపై వచ్చారు. బాపట్లలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఆర్డీఓగా పని చేస్తున్న ప్రస్తుత తరుణంలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఆమెను కలెక్టర్ వెంకట మురళి తోపాటు సహచర ఉద్యోగులు, రెవిన్యూ సిబ్బంది అభినందించారు.

విద్యార్థిని బైసాని హరితశ్రీని అభినందిస్తున్న నాయకులు

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి - అద్దంకి

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ప్రకటించిన పిజి లా సెట్ పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బైసాని శ్రీనివాసరావు, సుజాత దంపతుల కుమార్తె బైసాని హరితశ్రీ 113 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాంధించిన సందర్భంగా తెలుగు దేశం వార్డు ఇన్‌చార్జ్ చుండూరి మురళీ సుధాకరరావు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఫోనులో అభినందించారు. బైసాని హరితశ్రీ 1నుండి 10వ తరగతి వరకు పట్టణంలోని హెూలీఫెయిత్ పాఠశాల్లో విద్యాభ్యాసం చేశారు. ఇంటర్ నుండి డిగ్రీ వరకు ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాదులో నడిచ కాలేజీలో చదువుకున్నారు. కాలేజీకి నారా బ్రహ్మణి చైర్మన్‌గా వ్యవరిస్తున్నారు. టిడిపి నాయకులు అంకం నాగరాజు, బిజెపి పట్టణ అధ్యక్షులు షేక్ కాలేషాబాబు, విరాట్ అభినందించారు.

బదిలీలైన ఉద్యోగులతో ఎంపిపి, ఎంపిడిఓ

ఉద్యోగులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - అమృతలూరు

మండలం నుండి వివిధ శాఖలో పనిచేసే ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు సాధారణ బదలీలైన దృష్ట్యా వారికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈఓపిఆర్‌డిగా పనిచేసిన రవి శంకర్ గుంటూరు జిల్లా చేబ్రోలుకు బదిలీ కాగా వ్యవసాయ అధికారిగా పనిచేసిన ఉయ్యూరు లోకేశ్వరి, ఎంపిడిఓ కార్యాలయ పరిపాలన అధికారి కొల్లూరుకు, అమర్తలూరు కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన అధికారులకు ఎంపిపి రావర్ల నరేంద్ర, ఎంపిడిఓ మారుతి శేషమాంబ, ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులు వాలు, పూల మాలలతో సత్కరించారు.

21న ఆపరేషన్ సింధూర్‌పై సెమినార్

ప్రజాశక్తి - బాపట్ల

ఆపరేషన్ సింధూరం, ఆపరేషన్ కగార్ అనంతర పరిణామాలపై ఈనెల 21న సెమినార్ పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సిపిఎం నాయకులు పి కొండయ్య, సిఐటియు నాయకులు కె శరత్ గురువారం తెలిపారు.

ఆర్యాధ్యను అభినందిస్తున్న డాక్టర్ గీతారాణి

సాయి ఆరాధ్యకు అభినందనలు

ప్రజాశక్తి-శింగరాయకొండ : శింగరాయకొండ స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న కెవి.సాయి ఆరాధ్యకు వరల్డ్ గిన్నిస్ బుక్ రికార్డులో చోటు దక్కింది. భారత్ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ తరపున నిర్వహించిన ది లార్జెస్ట్ కూచిపూడి నత్యంలో సాయి ఆరాధ్యకు వరల్డ్ గిన్నిస్ రికార్డులో చోటు దక్కినట్లు స్మార్ట్ జన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతా రాణి తెలిపారు. సాయి ఆరాధ్యను గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతా రాణి మాట్లాడుతూ చిన్న వయసులో వరల్డ్ గిన్నిస్ రికార్డులో పేరు నమోదు కావడం అభినందనీయమని తెలిపారు. ఆరాధ్య తల్లిదండ్రులను గీతారాణి అభిన ందించారు. ఈ సందర్భంగా ఆరాధ్యకు స్మార్ట్ జెన్ ప్రిన్సిపల్, టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

గురుకులాల్లో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : జిల్లాలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2025 - 2026 విద్యా సంవత్సరానికి 5 వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ విద్యా సంస్థల జిల్లా కో ఆర్డినేటర్ డి.జయ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో సంబంధించి ప్రవేశ పరీక్షలో అర్హత కలిగిన విద్యార్థినులు (బాలికలు) ఈనెల 22న చీమకుర్తి లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో హాజరు కావాలన్నారు. బాలురు ఈ నెల 23న దర్శి లోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలకు హాజరు కావాలన్నారు. జూనియర్ ఇంటర్ విద్యార్థులు మొదటి దఫా ఎంపిక కాబడిన మరియు రెండవ దఫా ఎంపికైన బాలికలు ఈ నెల 26న సింగరాయకొండ లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల కళాశాలలో హాజరు కావాలన్నారు. బాలురు ఈ నెల 27 న దర్శి బిఆర్. అంబేద్కర్ గురుకుల కళాశాలలో హాజరు కావాలని తెలిపారు. జిల్లాలో 6 నుంచి 9 వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేయుటకు అర్హత ఉన్నవారు ఈ నెల 23 లోపు దరఖాస్తులు ఆయా పాఠశాలలో సమర్పించాలన్నారు. ప్రవేశానికి ఈ నెల 25 న బాలికలకు మార్కాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల, బాలురు కు దర్శి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకూ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని పేర్కొన్నారు. మెరిట్, మరియు రోస్టర్ ప్రకారం సీట్లు కేటాయించనున్నట్లు ఆమె తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి -ఒంగోలు సిటీ : ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు) 2025- 2026 వ సంవత్సరానికి రెండో విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ (వెబ్‌సైట్)లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎ. రాజేశ్వరరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఐటిఐ ఐ ఎన్‌సిఐఎన్ అనే వెబ్ సైట్ ద్వారా తమ దరఖాస్తులను జులై 15 లోపు రిజిస్ట్రేషన్ చేసు కోవాలన్నారు. ప్రింటు కాపీని డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్నవారు జులై 17న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు గుంటూరు రోడ్డు, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు)లో మధ్యాహ్నం 1 గంట లోపు హాజరు కావాలన్నారు. జులై 21 కౌన్సెలింగ్ ప్రారంభ మవుతుందన్నారు. అభ్యర్థులు కౌన్సిలింగ్‌కు హాజరై అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. అడ్మిషన్ సమయంలో అభ్యర్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్‌లను తపతప్పనిసరిగా కార్యాలయంలో అందజేయాలన్నారు. పూర్తి వివరములకు 9603041678, 8977711292 సెల్ నంబర్లు లేదా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (బాలికలు) ఒంగోలు ఆఫీసు నందు పని వేళల్లో సంప్రదించాలన్నారు.

జీతాలు చెల్లించాలని కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

పంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరుతూ మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాకు సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి. శ్రీకాంత్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఒక్కరోజు పనికి రాకపోతే గ్రామం అంతా మురికి కూపంగా మారుతుందన్నారు. అలాంటి కార్మికులకు గత మూడు నెలల నుంచి జీతాల ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరైన పద్ధతి కాదన్నారు కార్మికులు పలుమార్లు తమజీతాలు ఇవ్వాలని అడుగుతుంటే రేపు,మాపు ఇస్తామని కాలం వెల్లదీస్తున్నారు తప్పా వారి జీతాలు చెల్లించలేదని తెలిపారు. దీంతో గతమూడు రోజులుగా కార్మికులు సమ్మెబాట పట్టినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడంతో గత్యంతరం లేనిపరిస్థితుల్లో పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు బైటాయించారన్నారు. కార్మికులకు మద్దతుగా సర్పంచి దేవరకొండ జయమ్మ ధర్నా లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో నిధులు ఉన్నా కార్మికులకు జీతాలు పెట్టకుండా తనపై ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు వెంటనే కార్మికులకు జీతాలు ఇవ్వాలన్నారు. కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ కార్మికుల వద్దకు వచ్చి జీతాలు బిల్లులు జూన్ 5న పెట్టినట్లు పైలు చూపించారు. సోమవారం జీతాలు చెల్లిస్తామని తెలిపారు. దీంతో స్పందించిన సర్పంచి జయమ్మ మాట్లాడుతూ ఐదో తేదీ జీతాలు బిల్లులు పెటితే ఆపైలు ఇప్పటివరకు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దీని వెనక ఎవరి ప్రమేయం ఉంది, ఎవరిపాత్ర ఉందని ప్రశ్నించారు. జీతాలు బిల్లుమీద సంతకం పెట్టలేదని తనపై అసత్య ఆరోపణలు చేయటం ఎంతవరకు సబబు అని ఆమె ప్రశ్నించారు సామాజిక సేవాకార్యకర్త సామ్యూల్ మాట్లాడుతూ తమ ప్రాణాలను ప్రణంగా పెట్టి వీధులను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాలు ఆపడంలో ఆంతర్యం ఏమిటన్నారు. వెంటనే వారికి జీతాలు చెల్లించాలన్నారు.ఈ విషయాలు తనకు తెలియదని వెంటనే కార్మికులకు జీతాలు చెల్లిస్తామని కార్యదర్శి తెలిపారు. దీంతో కార్మికులు ధర్నా విరమించి విధుల్లో చేరారు ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు నలతోటి రామారావు, కండ్లగుంట శ్రీనివాసరావు, పంచాయతీ కార్మికులు మాదాసు సుబ్బారావు, మగ్గారావు, నలతోటి ఎలీషా , స్టాలిన్ మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరు పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి- చీమకుర్తి

జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు కోరారు. స్థానిక పంగులూరి కష్ణయ్య భవనంలో సిఐటియు మండల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి జి. అప్పలనాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలో వచ్చాక కార్మిక హక్కులపై దాడి తీవ్రం చేసిందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్సు తీసుకొచ్చారని విమర్శించారు. దీనివల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. పని గంటలు పెరుగుతాయన్నారు.సమ్మె హక్కు, యూనియన్ హక్కులు కోల్పోతారని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే విధంగా తీసుకొచ్చారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తున్నారని తెలిపారు. ధరలు, నిరుద్యోగం పెరిగిందన్నారు. రాష్ట ప్రభుత్వం కూడా పని గంటలు పెంచుతూ మరోవైపు మహిళలు కూడా నైట్ షిప్టులు పని చేయాలని మంత్రివర్గంలో తీర్మానించడం సరైంది కాదన్నారు. ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు బొడ్డు ఓబులేసు, నుగ్గు శ్రీను, కనకరాజు, శారద, వెంకటేశ్వర్లు బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

రాంబాబుకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని మల్లికార్జున్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న అర్రిబోయిన రాంబాబును గౌదగట్ల వారిపాలెం పాఠశాలకు బదిలీ అయ్యాడు. ఈ సందర్భంగా మల్లికార్జున్ నగర్ కాలనీవాసులు, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులను రాంబాబును గురువారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాంబాబు మాట్లాడుతూ 2017లో మల్లికార్జున్ నగర్ పాఠశాలలో విధుల్లో చేరినట్లు తెలిపారు. కాలనీలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు చదువు యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి ఎక్కువ మంది పిల్లలు పాఠశాలలో చేరే విధంగా కషి చేశానన్నారు. ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి పర్యావరణంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన నోటు పుస్తకాలు దాతల సాయంతో ఉచితంగా సమకుర్చినట్లు తెలిపారు. విద్యా కమిటీ సభ్యులతో మమేకమై పాఠశాల మరియు గ్రామ అభివద్ధికి పాటుపడి ఆదర్శ పాఠశాలగా మార్చినట్లు తెలిపారు. ఎనిమిది సంవత్సరాల కాలంలోనే జిల్లా మరియు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవటం ఆనందంగా ఉన్నారు. ప్రజలు, ఉపాధ్యాయులు తనకు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు పట్ల తనపై బాధ్యత ఇంకా పెరిగిందని తెలిపారు. సభ అనంతరం రాంబాబును పూలమాలలు, దశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.సునీత, అంబటి బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రమణి, మీరావలి, న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాంబాబును సన్మానిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సరస్వతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని వెల్లంపల్లి ఎంపిటిసి అద్దేపల్లి దుర్గాభవాని తల్లి వలివర్తి సరస్వతి దశదిన కర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ పాల్గొని సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళు లర్పించిన వారిలో టిడిపి మండల అధ్యక్షుడు మండల జయంత్ బాబు, క్లస్టర్ ఇన్‌ఛార్జి దేవ బత్తిన ప్రసాదరావు, దాట్ల వేణు రాజు, ముళ్ళూరి మురళి, చింతల శ్రీనివాసరావు, ముప్పా రవి. టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.